# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 26 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## దేశ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం




వివరాలు మెయిన్‌లో...

# రైతులకు వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** వ్యవసాయ క్షేత్రంలో రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్రతో కలిసి వ్యవసాయ రంగంపై వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉండాలని వ్యవసాయంలో రైతులకు వచ్చే సమస్యలను పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వివిధ అంశాలలో రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. క్లస్టర్‌ల వారిగా ఉండే వ్యవసాయాధికారులు స్థానిక ఫర్టిలైజర్ దుకాణాలలో ఉండే స్టాక్‌పై దృష్టి పెట్టాలని, షాప్ యజమానులు మందులు కొనుగోలు చేసిన తర్వాత రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని తెలిపారు. పిఎం కిసాన్ ఈకెవైసిలో సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. రైతుల భూముల సర్వే నంబర్ ఆధారంగా పంటల వారిగా క్రాప్ బుకింగ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను ఈపాస్ ఏఈఓ లాగిన్ ఏ విధంగా పనిచేస్తుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని దుబాసి చంద్రమౌళి ఫర్టిలైజర్ షాప్‌ను సందర్శించారు. షాప్‌లోని స్టాక్ వివరాలు, రశీదులు పరిశీలించారు. ఈపాస్ యంత్రాల పనితీరు, తదితర వివరాలను షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడి కె శ్రీపాల్, ఏటూరునాగారం ఏడి ఎన్ శ్రీధర్, స్థానిక వ్యవసాయ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాక్స్, మండలంలోని మైలారం, రాగన్న గూడెం గ్రామాలలో ఐకెపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యంకు మద్దతు ధరలకు విక్రయించాలని అన్నారు. వాన కాలంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ కొనుగోలు సెంటర్లల్లో విక్రయించే రైతుల సంఖ్య అధికమైందన్నారు. రైతులెవ్వరు దళారులను ఆశ్రయించి ధాన్యాన్ని తక్కువ ధరలకు అమ్ముకోవద్దని సూచించారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల ధాన్యం రోజుల తరబడి కోనుగోలు కాకుండా కేంద్రాలలో నిల్వ ఉండేదని, రైతులు ప్రభుత్వానికి కొనుగోలు చేయడానికి విముఖత చూపేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. పంద్రాగస్టు వరకు రైతుల రుణమాఫీ చేసి తీరుతాం అని జన జాతర సభలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలున నా దృష్టికి తీసుకువాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు సరికొండా కృష్ణా రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎనగందుల మురళి, ఉల్లెంగుల నర్సయ్య, గారే బిక్షపతి, ఎండి ఉస్మాన్, మునావత్ మంజ్యా నాయక్, నరసింహమూర్తి,మచ్చ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు ఒక పుస్తక నిలయం కావాలి

### ఏసిపి కిరణ్ కుమార్

**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్రతి ఇల్లు ఒక పుస్తక నిలయం కావాలని ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో మై హోమ్ మై లైబ్రరీ చాలెంజ్ పోస్టర్‌ను గురువారం ఏసిపి కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఒక పుస్తక నిలయంగా మారాలన్నారు. పిల్లలకు చిన్న తనం నుండే మంచి పుస్తకాలను పరిచయం చేయడంతోపాటు వారిలో పస్తక పఠనాన్ని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పుస్తక పఠనం అత్యుత్తమ అలవాటు అని , గతంలో లీడ్ లైబ్రరీ ప్రారంభించిన హాగ్ ఏ బుక్ చాలెంజ్‌కి చక్కని స్పందన లభిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో లీడ్ లైబరి అండ్ లిటరరీ సెంటర్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నేత మారెళ్ళ సేనాపతి బిజెపిలో చేరిక

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశింపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు, లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు మారెళ్ళ సేనాపతి భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి అర్బన్, ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపా లపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం కీర్తి సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలోకి వచ్చిన మీకు ఎల్లవేళలా మేము అండగా ఉంటామని కీర్తి సత్యపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం సేనాపతి మాట్లాడుతూ గతంలో ఎన్నో సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ పార్టీ ఎదుగుదలకు ఎంతో కష్టపడ్డానని వారన్నారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అనేక మైనటువంటి సంక్షేమ పథకాలు చూసి అన్ని వర్గాల ప్రజలకు అందిచ్చేటువంటి



ప్రతి ఒక్క పేద మధ్యతరగతి వాళ్లకు కూడా చేయూత నిచ్చే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని చూసి భారతీయ జనతా పార్టీలో చేరానని అన్నారు. నా ఊరు బాగు కోసం పార్టీ ఎదుగుదలకు నా వంతు కృషి చేస్తానని సేనాపతి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి మండల రఘునాథరెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, తోట ఓదెలు, ఊరేటి మునిందర్, నాంపల్లి కుమార్, బోరం రాజయ్య పాల్గొన్నారు.

## ఓటర్ సమాచార స్లిప్‌లు ప్రతి ఓటర్‌కు అందజేయాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటర్‌కు అందేలా పంపిణి కార్యక్రమం చేపట్టామని, పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో స్లిప్‌ల పంపిణికి సహకరించాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్, తహశీల్దార్ విశాలాక్షి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఓటర్ ఇళ్లకు వెళ్లి ఇన్ఫర్మేషన్ ఓటర్ స్లిప్‌లను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు సూచనలు ఇస్తూ డబ్బు, ప్రలోభాలకు లొంగవద్దని, స్లిప్‌ల పంపిణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్లిప్‌ల పంపిణి ఈనెల 24 నుండి వచ్చే నెల 8 వరకు చేపట్టడం జరుగుతుందన్నారు. సంబంధిత పార్టీల ప్రతినిధులు సహకరించి ప్రతి ఓటర్‌కు స్లిప్‌లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలపై ఆంక్షలు ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలపై ఆంక్షలను ఎత్తివేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేస్తున్న మమ్మల్ని గత ప్రభుత్వం గుర్తించి 428 జీవో ఇచ్చిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామీణ వైద్యుడు పది నెలలు ఏరియా హాస్పిటల్‌లో ట్రైనింగ్ చేయడం జరిగిందన్నారు. కానీ గత కొద్ది రోజులుగా అధికారులు ఆర్ఎంపీ వైద్యులపై దాడులు, ఎంక్వైరీలు చేయడం సరికాదన్నారు. తమపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి తమను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండోట వెంకటచారి, లొంక మల్లేశం, నాగన్న, పి సుధాకర్, పి సోమేశ్వర్, రాజశేఖర్, రాములు,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలుచేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కులేదు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్‌పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భువనగిరిలో ఏర్పాటుచేసిన కేసీఆర్ రోడ్‌షోకు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ అమలుచేయడం లేదన్నారు. కావున కాంగ్రెస్‌కు ఓటేస్తే మరోసారి మోసపోవడం ఖాయమన్నారు. ఈ ప్రాంత కుర్మబిడ్డ క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకో



వాలని, భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కనకయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, బీఆర్ఎస్ నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగం చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థికే సీపీఎం మద్దతు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేశంలో బీజేపీ ప్రమాదకరంగా మారిందని, మతోన్మాద బీజేపిని ఓడించడానికి ఇండియా కూటమి అభ్యర్థికే సీపీఎం మద్దతు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివం గార్డెన్‌లో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల సీపీఎం నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా నాయకులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, అబ్బాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు జాతీయ బ్యాంకులలో తీసుకున్న 16 లక్షల కోట్ల రుణాన్ని బీజేపీ ప్రభుత్వం మాఫీ చేసిందని దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకులు దివాలా తీశాయన్నారు. ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రభుత్వం వంటి నినాదాలతో దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు వెల్లడించాలని ఆదేశించిన తర్వాతే బీజేపీ బాగోతం బయటప



డిందని, మొత్తం బాండ్లలో 8 అని, అవి రూ.262 కోట్లు కేవలం బీజేపీ ఖాతాలో జమకావడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొందన్నారు. మతోన్మాద, కార్పోరేట్ బీజేపిని ఓడించి దేశాన్ని రక్షించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రాజు, ఇర్రి అహల్య, సోమయ్య, జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, నాగరాజు, ఎండీ షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మహేందర్, సాదం రమేష్, రాజు, సోమ అశోక్‌బాబు, సోమసత్యం, ఎం నాగయ్య, శంకరయ్య, పుల్లయ్య, నర్సయ్య, కలమ్మ, లక్ష్మి, ఇంద్రారెడ్డి, తోట రాజు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలం మైలారం గ్రామ రెడ్డి సంఘం సమీక్ష సమావేశంలో రెడ్డి సంగం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి రెడ్ల అభినందన సభ ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేయాలన్నారు. మన రెడ్డి కార్పొరేషన్ లో కొన్ని నిధులు,నియమాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని మే 2



తారీకు గురువారం రోజున ఉదయం 10:00 గంటలకి రెడ్డి కృత్తజ్ఞత సభ కెవిఎస్ ఫంక్షనల్ భీమారం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి మన రెడ్డి సంఘం సభ్యులు అందరూ పెద్ద ఎత్తున రావాలని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం యావత్ తెలంగాణ రెడ్డి కుటుంబాలకు సంతోషకరమైన విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. పేద రెడ్డి కుటుంబాలకు చెందిన ఎంతోమంది ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు అర్జల క్రిషన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పైడిపల్లి భీమారెడ్డి, వరంగల్ కృష్ణారెడ్డి, కార్యదర్శి పరిపాటి రాజు, తుమ్మ భూపాల్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, లేతకుల రత్నాకర్ రెడ్డి, సంధి రవీందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, పరుపాటి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్వాన్ జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల అద్భుతమైన ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు యాజమాన్యం బందు వెంకట్, యాట మైపాల్‌రెడ్డి, ముప్పిడి జగదీష్ తెలిపారు. బైపీసీలో స్టేట్ 2వ ర్యాంకు 437/440 సాధించిన కంచు దివ్యను మంత్రి సీతక్క అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సహకరించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

## వరంగల్ లోక్‌సభ స్వతంత్ర అభ్యర్థిగా మోత్కుపల్లి ప్రభాకర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని లింగాలఘణపురం మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి ప్రభాకర్ వరంగల్ లోక్‌సభకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్‌పత్రాన్ని రిటర్నింగ్ అధికారి ప్రవీణ్యకు గురు



వారం సమర్పించి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండి అంజయ్య, గ్యార రాంనర్సయ్య, గట్టగల్ల సురేష్, గూనింటి చిన్నస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన పోలు చంద్రమ్మ (91) అనే వృద్ధురాలు ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని మృతి



చెందింది. ములుకనూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్‌కు వెళ్లింది. తిరిగి వస్తుండగా వాటర్ ట్యాంకు వద్ద ఆగి ఉన్న టిఎస్03ఎఫ్ఇ2103 నంబరు గల ట్రాక్టర్‌ను డ్రైవర్ సాత్రబోయిన రాజేష్ ఒక్కసారిగా రివర్స్ తీసాడు. ట్రాలీ ఢీకొనడంతో వృద్ధురాలు చంద్రమ్మకు గాయాలైలు కాగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా మృతురాలి కుమారుడు నారాయణ పిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ దేవరకొండ సురేందర్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో 11వ డివిజన్ కార్పొ



రేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన తో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ఆరు గ్యారంటీ లు అందజేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే తాను కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. తనతో పాటు 11వ డివిజన్ ముఖ్య నాయకులు చేరడం జరిగిందన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** హనుమకొండ నుండి వరంగల్ చౌరస్తాకి ఆటోలో TS03UC1109 వచ్చినటు



వంటి మహిళ తన తన బ్యాగు మర్చిపోగా ఆటో డ్రైవర్ బ్యాగును గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్పడం జరిగింది. ఆ బ్యాగులో విలువైనటువంటి బంగారు ఆభరణాలు 40,000 రూపాయల నగదు ఎలా ఉన్నాయో అలానే తీస్కొని రావడంతో పోయిందనుకున్న బ్యాగు తిరిగి దక్కడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివ కుమార్ ఆటో డ్రైవర్ని అభినందించడమే కాకుండా తన చేతుల మీదుగానే బాధితులకు బంగారాభరణాలు, నగదు అప్పగించడం జరిగింది.

## వివాహ వేడుకలకు రూ. 20000/- ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఏటూర్‌నాగారం:** మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నెగరికంటి ముత్తేష్ కూతురు వివాహ వేడుకలకు 20000/ రూపాయల ఆర్థిక సహాయం మరియు క్వింటా రైస్ అందించి అండగా మండల కాంగ్రెస్ నాయకులు నిలిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కన్నాయిగూడెం ఎస్ఐ



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం కు చెందిన స్వరూప అనే రక్తహీనత మహిళకు అరుదుగా దొరికే AB పాజిటివ్ రక్తం అవసరం ఉంది అని ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో చూసి, కన్నాయిగూడెము యస్ ఐ సురేష్ సార్ గారు వెంటనే కన్నాయిగూడెము నుండి వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. ఈ సందర్బంగా యస్ ఐ సురేష్ సార్ గారు మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా గొప్పది అని, ఆరోగ్యం గా ఉన్న అందరూ రక్తదానం చెయ్యాలని అన్నారు. హాస్పిటల్ కు వచ్చే పేషంట్ ల కు రక్తం ఎలా సమాకురుస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం పై అవగాహనా కలిగించాలని బ్లడ్ డోనర్స్ కు సూచించారు. బ్లడ్ డోనర్స్ యస్ఐ కి శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, అకౌజు సతీష్, అజాస్,హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని మాధవరావుపల్లి అంగన్‌వాడీ కేందంలో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుని విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆకుల దివ్య, ఆశ వర్కర్ ఎన్ మమత లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధిని నుండి నిర్మూలిద్దాం



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంతలో వైద్య సిబ్బందిచే మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినం జరుపుకుంటామని తెలిపారు. మొట్టమొదటిగా ఇది 2008 సంవత్సరంన ప్రారంభించారు. మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చుని, నివారించవచ్చుని, మలేరియా వ్యాధికి చికిత్స ఉందని తెలిపారు. సమాజం నుండి మలేరియా వ్యాధిని పారద్రోలాలని దీనికి ప్రతి ఒక్కరు అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ చేయూత అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్యాధికారులు ప్రసాద్, రంజిత్, శ్రావణ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్‌రావు, సంపత్, భాస్కర్, హెల్త్ ఎడ్యుకేటర్లు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరూరి రమేష్ గారి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/గణపురం:** వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి అరురి రమేష్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ బీజేపీ మండల అద్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య, బిజెవైమ్ రాష్ట్ర కళాశాల కన్వీనర్ మంద మహేష్ లు పేర్కొన్నారు. వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి రమేష్ నామినేషన్ సంధర్భంగా గణపురం మండలము నుండీ 300 మంది తరలివెళ్లారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అంతేగాక ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందనీ అన్నారు. పేదల కోసం ప్రత్యేకంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరికీ న్యాయం జరుగుతుంది అన్నారు. వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి రమేష్ ను అత్యదిక మెజార్టీ తో గెలిపించి, ఢిల్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి గౌడ్, చింతి రెడీ పాపిరెడ్డి, చందు, చెలుమల్ల ప్రవీణ్, శేషు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో గురువారం భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జి పింగిలి రామ్మోహన్‌రెడ్డి, పనికరలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో ఇంటింటా బిజెపి ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే చంద్రుగొండలో మానుకోట పార్లమెంట్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటా బిజెపి పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఎలాగైనా మానుకోటలో సీతారాంనాయక్‌ను గెలిపించుకోవాలని, తద్వారా భారతదేశంలో మోడీ గెలవాలని ఇక్కడ అక్కడ బిజెపి గెలిస్తే, రాష్ట్రానికి, దేశానికి జరగబోయే ప్రయోజనాలు వివరాలను తెలియజేస్తూ ఇప్పటి వరకు మోడీ సాధించిన విజయాలను తెలియజేస్తూ ఇంటింట ఓటర్లకు వివరించారు. ఆయా గ్రామాలలో జరిగిన ఇంటింటి భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నెక్కొండ మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, దామరచర్ల రామారావు, అశోక్, మల్లేష్, సతీష్ రావు, ఓగ్గుల బబ్బులు, గణేష్, రాజు, మధు గౌడ్, కాశబోయిన అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమ పద్ధతిలో దుస్తులు కుట్టాలి



**ప్రజాపక్షం/నెక్కొండః** మహిళా సంఘ సభ్యులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఉచిత దుస్తులను నెక్కొండ మండల మహిళా సంఘం సభ్యులు కుట్టడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని గురువారం భారతి మండల సమాఖ్యలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా డిఆర్‌డిఓ అధికారిని కౌసల్యదేవి అన్నారు. పాఠశాలకు సరఫరా చేసే దుస్తులను కుట్టడానికి ముందుకు వచ్చిన మహిళలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, జిల్లా డిఆర్‌డిఓ రేణుక దేవి, డిపిఎం భవాని, ఏపిఎం శ్రీనివాస్, ఏపిఓ జాకబ్ , మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, సిసిలు రవీందర్, ఏకాంబరం శారద, మాణిక్యం, వెంకట్‌లతో పాటు ట్రైనర్లు యమునా, కోకిల, వెంకటేశ్వర్లు, శ్వేత, శ్రీనివాస్, దీక్షకుంట, నెక్కొండ మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితే కానీ పట్టించుకోరా



**ప్రజాపక్షం/రేగోడు:** ప్రధాన రహదారిపై రాళ్ల కంకర డెస్ట్ వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రేగోడు నుండి నారాయణఖేడ్ వెళ్లే రహదారిపై వైన్స్ ముందు రాళ్ల కుప్పలు ఇసుక డస్ట్ వేసి పదిహేను రోజులు అవుతున్న తొలగించకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాల గురవుతున్నారు. అటు పంచాయతీ అధికారులు పోలీసులు పట్టించుకోకపోవడం పై ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ఏటూరు నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బట్టల శెట్టి గౌతం, చావ భాస్కర్, కొంకటి శ్రీనివాస్, జెగజెంపుల సమ్మయ్యలకు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, నాయకులు ఎర్రబెల్లి మనోజ్, చిటమట రఘు, ఖలిల్, నమ కరం చందు గాంధీ, అయూబ్, ముక్కెర లాల్లయ్య, సులేమాన్, గంపల శివ, హన్మంత్, పాగా నాగారాజు, శ్రీనివాస్, రంజిత్, నర్సింహారావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్: బాలుడు మృతి



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన రాహుల్ యాదవ్ (16) బుధవారం రాత్రి తమ ఇంటి ఆవరణలో ఉన్న కూలర్ ప్లగ్ పెడుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కథనం ప్రకారం నగరంపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన బాలరాజు యాదవ్ కుమారుడైన రాహుల్ యాదవ్ కూలర్ ప్లగ్ వైర్లు ఊడిపోగా విషయం గమనించకుండా కరెంటు బోర్డుకి ప్లగ్గు పెడుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు రాజును ఆస్పత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉపాధి కూలీలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండలంలోని శివాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి గాయపడిన ఉపాధి కూలీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి ఆయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి చండాయోగంలో పాల్గొన్న మంత్రి దామోదర్



**ప్రజాపక్షం/రేగోడు :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం రేగోడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామ్ రావు కులకర్ణి డైరెక్టర్ నాగేందర్ రావు ఇంట్లో జరిగిన సుదర్శన యాగం, చండీయాగం గణపతి హోమంలో లో పాల్గొన్నారు. అక్కడే ఉన్న శ్రీ దత్తాత్రేయ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ కులకర్ణి దత్తు కులకర్ణి తదితరులు ఉన్నారు అనంతరం రేగోడు లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. రేగోడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు గొల్ల కృష్ణ యాదవ్, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రంలో వెలసిన బేతాళ స్వామి దేవాలంయ జాతర ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం రెండవ రోజు పోచమ్మ దేవతకు బోనాలు అందంగా అలంకరించి ఆటపాటలతో భాజా భజన్తీయుల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుతో పోచమ్మ దేవాలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణాలు చేసి బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభ స్థలం పరిశీలించిన మెదక్ డిఎస్పి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈనెల 30న జరగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను మెదక్ డిఎస్పి రాజేష్ పరిశీలించారు. సభ జరిగే ప్రదేశాన్ని, గురువారం సందర్శించారు. సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం స్థలాలు పరిశీలించారు. దేశ ప్రధాని పాల్గొనే సభలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, బిజెపి నాయకులు బ్రహ్మం, కాల రాములు, మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు ఉన్నారు.

## విశాల్ జనసభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ బిబీ పాటిల్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఈనెల 30న జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే విశాల్ జన సభ ఏర్పాట్లను జహీరాబాద్ ఎంపీ బిబీ పాటిల్ గురువారం పర్యవేక్షించారు. అల్లాదుర్గం జాతీయ రహదారి ఐబి ప్రక్కన నిర్వహించే సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు పరిశీలించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సభ విజయవంతం చేసేందుకు కార్యచరణ ప్రారంభించారు. సభ విజయవంతం అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మం తదితరులున్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపా దాస్ మున్షిని కలిసిన మెదక్ డిసిసిబి చైర్మన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షిని గురువారం మెదక్ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలో నెలకొన్న పార్టీ పరిస్థితులను ఆయన ఆమె దృష్టికి తెచ్చారు. అయితే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలిపించుకోవాల్సి ఉందని, అలాగే మెదక్ స్థానం నుండి నీలం మధు ముదిరాజును భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి పేర్కొన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తదితరులను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుందాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజులు గెలిపించుకుందామని గజ్వేల్ మండల ముదిరాజ్ సంఘం నేతలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం స్థానిక కోల అభిరాం ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ సంఘ నేతలు సమావేశమయ్యారు. గజ్వేల్ ముదిరాజ్ అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నీలం మదు యువసేన ఇంచార్జి సుంకరి మహేష్ , ఫిషరీస్ డైరెక్టర్ సత్తయ్య , ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి తలారి భిక్షపతి తదితరులు హాజరై మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి నీలంమదు ముదిరాజ్ కు టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల మన్ననలు పొందుతున్న, బడుగు బలహీన వర్గాలకు చెందిన నీలం మదును గెలిపించడం ద్వారా నిస్వార్థంగా సేవలందించనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేయగా, త్వరలోనే పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోనున్నట్లు చెప్పారు. అంతేగాకుండా అక్టోబర్ 15వ తేదీలోపు రూ 2 లక్షల పంట రుణమాఫీ వర్తింపజేయనున్నట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి రైతులు ఎప్పుడు రుణపడి ఉంటారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే దిశగా రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగుతుందని, బిసిడి నుంచి బిసిఎ లోకి ముదిరాజులను చేర్చడంతో పాటు మంత్రి పదవి, ముదిరాజ్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటిండం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు గుంటుకు భిక్షపతి, మంద నర్సింలు, యాదగిరి, సింగాటం రాజు, రాజశేఖర్, అక్కారం బాల్ రాజు, బెజాగం మహిపాల్, నాగులు, లక్ష్మీ నరసయ్య, దాతర్ పల్లి సంత్య, భయ్యరం బాల్ రాజ్, శేరిపల్లి మంద రమేష్ , నర్సింలు బంగ్లవెంకటాపూర్ సామి, మక్తమసాన్ పల్లి రమేష్, సామి, శ్రీగిరిపల్లి వెంకట్, ప్రజ్ఞాపూర్ రామకృష్ణ, గజ్వేల్ కేశమైన బాస్కర్, జంగం సుధాకర్, పిట్ల నాగరాజు, కోమటి బండ రమేష్, రంగపేట రమేష్, పల్లెగపహడ్ నర్సింలు, కనకయ్య, ఎటిగడ్డ కిష్టాపూర్ యాదగిరి, లింగరాజ్ పల్లి మంద రాజు, ముట్రాజ్ పల్లి సుదర్శన్ , జంగిటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి మ్యాడం బాలకృష్ణ



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నేత మ్యాడం బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరుకున్నారు. గురువారం గాంధీ భవన్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండ రెడ్డి లు మ్యాడం బాలకృష్ణ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేయడంలో బాలకృష్ణ కీలక పాత్ర పోషించారు. పది సంవత్సరాలు కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలను వెన్నుదన్నుగా నిలిచారు.అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ టిక్కెట్ ఆశించిన మ్యాడం బాలకృష్ణ కు అధిష్టానం అప్పటి పరిస్థితుల ప్రభావంతో టిక్కెట్ కేటాయించలేదు.దింతో బాలకృష్ణ కొంతకాలం క్రితం పార్టీని విడి బిఆర్ ఎస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు ఆయన తిరిగి గాంధీ భవన్ చేరుకుని కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన రాకపట్ల జగ్గారెడ్డి అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ కోసం మరింత కష్ట పడి పని చేయాలని జగ్గారెడ్డి, కొదండరెడ్డి లు మ్యాడంకు సూచించారు. పార్టీ విజయానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మ్యాడం బాలకృష్ణ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలుతో ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తిగా వున్నారని ప్రజల అభీష్టం మేరకు తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు బాలకృష్ణ స్పష్టం చేశారు.

# మోదీ ప్రభుత్వాన్ని డిల్లీ నుండి తరిమికొట్టాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** బిజెపి పార్టీ అబద్దపు ప్రచారాలను ప్రజలు నమోద్దని, లోక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాని ఢిల్లీ నుండి తరిమికొట్టాలని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకుడు గండి గిరితోపాటు 30 కుటుంబాలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను ఎంఎల్ఏ మాధవరెడ్డి కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి వందరోజుల పని కల్పించాలనే లక్ష్యంతో ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందన్నారు. కాని ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42రోజులే పని కల్పిస్తుందని, మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాది వందరోజుల పని కల్పించడంతోపాటు గతంలో మాదిరిగానే పనిముట్లు అందిస్తామని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400లు అందిస్తామన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతి ఒక్కరికి సమన్యాయం అందిచాలన్నదే రాహుల్‌గాంధీ లక్ష్యమని, యువకుల బలిదానాలు చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాని ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చేశారన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్టె చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, బాణాల శ్రీనివాస్ ప్రసన్న, తుమ్మలపల్లి సందీప్, కొంకిస మదన్ కుమార్, పంబి వంశీకృష్ణ, పేరం బాబురావు, దండెం రతన్‌కుమార్, కొయ్యడి సంపత్, మైదంరాకేష్, మేడం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ సెంటర్‌లో ఈసిసిఈడే



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలోని నర్సంపేట 4 అంగన్‌వాడీ సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్య పిల్లల తల్లిదండ్రులను పిలిపించి ఈసిసిఈ డేను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల ద్వారా ఆటపాటలతో విద్యతో పాటు పిల్లల సాంఘీక, శారీరక అభివృద్ధికి పునాది వేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు వర్క్‌బుక్స్‌ను అందించడం జరిగింది. గత సంవత్సరం 40మంది ప్రీ స్కూల్ విద్యార్థులు నమోదయ్యారని, సమయపాలనతో పాటు పిల్లల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. మే నెలలో కూడా పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు పంపాలని కోరారు. వేసవిలో పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌ఎంఎస్‌సి సభ్యులు కాత్యం తేజశ్రీ, గడ్డం భవాని, ఆర్‌పి రజిత, ఆయా సునీత, తల్లులు అనూష, స్రవంతి, కృషిత, రమ్య, ధనలక్ష్మి , సుజాత, హీరా, హబీబా, రాబియా, పిట్టల రవళి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జడ్పీటిసి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన బోయిని సతీష్ యాదవ్ కూతురు వివాహానికి జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామకమిటీ అధ్యక్షులు నారగళ్ల రాంచంద్రం గౌడ్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగినది. ఈసందర్భంగా రాంచంద్రం గౌడ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంతో మందికి తన స్వంత డబ్బులతో సహాయం అందిస్తున్న జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త చెన్నాపూర్ గ్రామంలో సతీష్ యాదవ్ కూతురు వివాహానికి ఆర్థిక సహకారం అందించడం పట్ల గ్రామస్తుల తరుపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కవిత మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎరుకలి సాయిలు, పాల్గొన్నారు.

## ఇవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/దుబ్బాక:** ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమ అగ్రవాల్ అన్నారు. గురువారం దుబ్బాకలో తహసీల్దార్ లకు నిర్వహించిన ఎన్నికల శిక్షణా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్నా అడిగి తెలుసుకోవాలన్నారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. నియోజకవర్గంలోని తహశీల్దార్ లు, ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

## దీపా దాస్ మున్షినీ కలిసిన డిసిసిబి చైర్మన్

**ప్రజాపక్షం/కొండపాకః** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షిను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా హైదారాబాద్‌లోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలపడంలో జరిగింది.అలాగే కోమటిరెడ్డి బ్రదర్స్ వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డిని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా దీపా దాస్ మున్షి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, కొండపాక మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీప్‌దాస్ మున్షిని సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శివప్ప



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రజాపక్షం:** రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్ మన్షిని సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శివప్ప మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్చి దీప్‌దాస్ మున్షి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాపరిధిలోని మెదక్, జహిరాబాద్ సీట్లను కైవసం చేసుకునేందుకు సమిష్టిగా కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మెదక్ నుండి నీలం మధు, జహిరాబాద్ నుండి సురేష్‌షెట్కార్‌ను విజయం కోసం అవిశ్రాంతంగా కృషిచేయాలని సూచించారు.

# వేసవి కాలంలో ఆయిల్ పామ్ తోటలకు రక్షణ చర్యలు

**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడు కొనుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ రాష్ట్ర సంచాలకులు కె అశోక్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయం నుండి వేసవిలో పామాయిల్ మొక్కల సంరక్షణకు చేపట్టవలసిన చర్యలపై అన్ని జిల్లాల ఉద్యాన శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుండి 3 సంవత్సరాల వయస్సుగల ఆయిల్ ఫామ్ తోటలలో మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము లేదా జీలుగులు మొదలగు పచ్చరొట్టను చెట్టు మొదట్లో విత్తేందుకు రైతులు అవగాహన కల్పించాలని సూచించారు. జనుము



పూతకు వచ్చిన వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదు చుట్టు వేసుకోవాలని,మూడు సంవత్సరాల వయస్సు తోటలలో అప్పుడే వచ్చిన పుష్ప గుచ్ఛాలను ఎండిన ఆకులను వరిగడ్డిని,మొక్క జొన్న చొప్పను మొక్క మొదల్లలో మల్చింగ్ గా వేయాల న్నారు. మూడు సంవత్సరాల తోటలో మొక్కదగ్గర లోతుగా దుక్కులు దున్నటం చేయరాదని దీనివలన నీరు ఆవిరై మొక్కకు పరిపోయే నీరు లబించదని అన్నారు. రైతులందరు విధిగా మొక్కకు గంటకు 8లీటర్ల సామార్థ్యం గల రెండు డిప్పర్లను అమర్చుకొని 2 నుండి 3గంటలు నీరు అందివ్వాలని,ఎప్రిల్,మే మాసాలల్లో ఆయిల్ ఫామ్ మొక్కల పాదుల్లో తడి ఆరనివ్వకుండా చూసుకోవలన్నారు.నీటి ఎద్దడి వల్ల మొక్క గెలసైజు తగ్గదుకాని రెండు సంవత్సరాల తరువాత మగపుష్పాలు వస్తాయని,భూగర్భ జలాలు తగ్గడం వల్ల ఆయిల్ ఫామ్ మొక్కలకు నష్టం జరగదని, దిగుబడి తగ్గదని అపోహలకు రైతులు లోను కాకూడదని అశోక్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు రమేష్,సునీల్ కుమార్,ఆయిల్ ఫామ్ కంపని నర్సరి ఇంచార్జ్ గవాస్కర్,అరవింద్,శ్రావన్ పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలిద్దాం

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంతలో వైద్య సిబ్బందిచే మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినం జరుపుకుంటామని తెలిపారు. మొట్టమొదటిగా ఇది 2008 సంవత్సరంన ప్రారంభించారు. మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని, నివారించవచ్చని, మలేరియా వ్యాధికి చికిత్స ఉందని తెలిపారు. సమాజం నుండి మలేరియా వ్యాధిని పారద్రోలాలని దీనికి ప్రతి ఒక్కరు అధికారులు, అనధి



కారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ చేయూత అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్యాధికారులు ప్రసాద్, రంజిత్, శ్రావణ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్‌రావు, సంపత్, భాస్కర్, హెల్త్ ఎడ్యూకేటర్లు, స్థానిక వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### వరంగల్‌లో

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** మలేరియా నియంత్రణకు చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం మలేరియా దినోత్సవం నినాదం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం ద్వారా 2030వరకు 90శాతం మలేరియా కేసులను నిర్మూలించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించింది. తదనుగుణంగా వరంగల్ జిల్లాలో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకోని ఇప్పటి నుండే వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో వ్యక్తిగతంగా కుటుంబ పరంగా ప్రజలు తీసుకోవాల్సిన మలేరియా జాగ్రత్తల పైన సమాజపరంగా గ్రామాలు, మలేరియా నియంత్రణ పైన తీసుకోవాల్సిన జాగ్రత్తల




పైన ప్రభుత్వ పరంగా ఇంటింటి సర్వే చేపట్టాలని తెలిపారు. నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వల్ ఆఫరేషన్ చేపట్టాలని, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలుచేపట్టాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో, పట్టణ పరధిలో మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ యశిస్విని, ఇన్‌చార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, విజయేంద్ర కుమార్, సదానందం, మధుకర్, రాజశేఖర్, చక్రపాణి, కుమారస్వామి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,ఆశాకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### వెంకటాపూర్‌లో

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** పరిసరాల పరిశుభ్రతను పాటించి మలేరియాను దేశం నుండి పారదోలాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. ప్రపంచ మలేరియ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ తెలిపారు. దోమల వలన మలేరియా, బోధకాలు లాంటి జబ్బులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు ఇండ్లలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కొబ్బరి బొండాలు, పాత టైర్లు, లాంటి ఇతర వస్తులలో వర్షపు




నీరు చేరుకొని దోమలకు ఆవాసంగా మారే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, డాక్టర్ చందన, పిహెచఎన్ఓ శోభ, ఫార్మసిస్ట్ రాజమణి, ఎన్‌సిడి స్టాఫ్ నర్స్ రజిత, ఎల్‌టి కృష్ణ, ఏఎన్ఎం సూర్యకాంతం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహా రథోత్సవం...



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారు జామున స్వామి వారి రథోత్సవా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.జతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు ప్రటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## పేదల పక్షాన పోరాడే సిపిఎంను గెలిపించండి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పేదల పక్షాణ నిలబడే కమ్యూనిస్టులను గెలిపించాలని భువనగిరి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కోరారు. గురువారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్, మరిగడి, గానుగు పహాడ్, వడ్లకొండ, పసరమండ్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ మాట్లాడుతూ గత 35 ఏండ్లుగా తాను పేద ప్రజల కోసం ప్రజా జీవితంలో ఉన్నానన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ ఉపాది కూలీల పొట్టలు కొడుతుందన్నారు. నిధుల కోత పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేయాలని, పని దినాలు 200లకు పెంచి గిట్టుబాటు కూలీరేట్లను ఇవ్వాలన్నారు. మౌళిక వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల కోసం పోరాడే తమను గెలిపించి పార్లమెంట్‌కు పంఆలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ఓడించాలన్నారు. బిజెపి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రైతుల వ్యతిరేక చట్టాలు తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, బుర్రి ప్రసాద్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్ర ఆహాల్య, బోడ నరేందర్, పొత్కనూరి ఉపేందర్, బూడద గోపి, మీట్యానాయక్, ధర్మబిక్షం, బాలరాజు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మొక్క జొన్న పంట దగ్ధం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గుర్తు తెలియని వ్యక్తులు మొక్క జొన్న పంటకు నిప్పంటించడంతో పోలంలోనే పంట పూర్తిగా దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం ఆలిరాజీపేటో గురువారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పెద్దోల్ల నరసింహారెడ్డికి చెందిన కొత దశలో ఉన్న ఎకరం మొక్క జొన్న పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు బాధిత రైతు తెలిపారు. దింతో చేతికి వచ్చిన పంట పూర్తిగా దగ్ధం కావడంతో లక్ష రూపాయాల ఆస్థి నష్టం సంభవించినట్లు రైతు అవేదన వ్యక్తం చేశారు.

## ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఇసుక సేకరణ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణ అనుమతలు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి రిజ్వాయర్ నిర్మాణ పనులపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులకు దేవరుప్పల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యాం నుండి ఇసుక సేకరణకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక తరలించే టిప్పర్ వాహనాల ముందు భాగంలో బ్యానర్ కట్టించాలని, జిపిఎస్ ఏర్పాటు చేసి లైసెన్స్ కాఫీ అందజేయాలని, ఇసుర రవాల వివరాలు గ్రామ పంచాయితీ, మండల రెవెన్యూ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. దేవాదులకు తప్ప మిగతా వాటికి ఇసుక తరలిస్తే చర్యలు ఉంటాయనానరు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి అనిల్‌కుమార్, జనగామ నీటిపారుదల శాఖ అధికారి ప్రవీణ్, మైన్స్ అధికారి వినయ్‌కుమార్, గ్రౌండ్ వాటర్ ఎడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ వైద్యశాలల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

గ్రామీణ వైద్యశాలల నిర్మాణ నులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య శాఖ ఆద్వర్యంలో నిర్మాణం చేస్తున్న 77 గ్రామీణ వైద్యశాలలు, సెబ్ సెంటర్ల నిర్మాణ నులకు సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 77 సబ్ సెంటర్లకు గాను 8 పూర్తి అయ్యాయని, మిగతావి పనులు జరుగుతున్నాయన్నారు. 15వ ఫైనాన్స్ కింద మంజూరైన 6 సబ్ సెంటర్ల పనులు కూడా చేపట్టాలన్నారు. మరో 9 సెంటర్లకు మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో పంచాయితీరాజ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హరీష్‌రాజ్, ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించాలి**

పోలింగ్ కేంద్రాల్లో అని రకాల వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోనిన రైల్వే స్టేషన్ సమీపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి ఐదు పోలింగ్ బూత్‌లలో గల వసతులను ఆర్‌డిఇఓ దేవరాయి కొమరయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడ కొరకు టెంట్లు, మంచినీటి వసతి, వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లు ఓఇపణీ విధానాన్ని అడిగి తెలుసుకుంటు ఇంటింటికి బిఎల్‌ఓలు ఓటర్లు స్లిప్‌లు పంపిణీ చేయాలన్నారు. ఆర్‌డిఓ కొమరయ్యతో పాటు తహాశీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించకపోతే కరెంట్ కట్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ పురపాలక సంఘం గత కొన్ని రోజులుగా ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించే విధంగా ప్రత్యేకంగా ఇంటి పన్నుపై ఉన్న వడ్డీపై 90శాతం మాఫీ చేసే విధంగా వెసలుబాటు కల్పించినా కూడా కొంత మంది పన్ను చెల్లింపులో అలసత్వం వహిస్తూ వినియోగించుకోలేదని జనగామ మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల మున్సిపాలిటీ అభివృద్దికి ఆటంకం జరుగుతుందని, మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులో అలసత్వం వహించినందున ఇంటికి కరెంట్ కట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నయవంచనకు పర్యాయపదం..సిఎం రేవంత్‌రెడ్డి

### బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** నయవంచనకు పర్యాయపదం.. కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి అని బిజెపి మెదక్ లోకసభ అభ్యర్థి రఘునందన్‌రావు ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు స్పష్టమైన హామీనిచ్చి ఇప్పుడు వాయిదాలు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిజెపి నిర్వహించిన విశాలజనసభ బహిరంగసభలో బిజెపి లోకసభ అధ్యర్థి రఘునందన్‌రావు మాట్లాడుతూ ఆసరా పింఛన్లు సైతం 4వేలకు పెంచుతానని ఓట్లు వేయించుకోని ఇప్పుడు రేవంత్‌రెడ్డి నయవంచనకు గురిచేస్తున్నారని విమర్శించారు. అలాగే ప్రతి మహిళకు మహాలక్ష్మి కింద 2500 రూపాయలు ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ హామీలు కాదని గ్యారంటీలు అన్నారు. గ్రామాల్లో రైతు వేదికలు, స్మశానవాటికల నిర్మాణం కేంద్ర నిధులేనని స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కేంద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను రిజిస్టర్ పోస్టుద్వారా సిఎం రేవంత్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. ఇంతవరకు జవాబురాలేదన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులను మోసం చేసిన మాజీ కలెక్టర్,బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కులేదన్నారు. మూడేండ్లుగా ఎంఎల్‌సిగా ఉన్న వెంకట్రామ్‌రెడ్డి మెదక్ జిల్లాకు మూడు రూపాయల అభివృద్ధి చేయలేదన్నారు. రియల్ వ్యాపారంతో ఎకరం వంద కోట్లకు పైగా కొనుగోలు చేశారన్నారు.1985 నుండి సిద్దిపేటను కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని ఆరోపించారు. బిసి బిడ్డ అని చెప్పుకుంటున్నకాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు బిఆర్ఎస్ పార్టీలో ఈటెల రాజేందర్‌కు అన్యాయం చేసినప్పుడు ఎందుకు స్పందించలేదన్నారు. మూడు నెలల్లో నాలుగు పార్టీలుమార్చిన నీలం మధకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బిజెపిని గెలిపించి మోదీని మూడోసారి ప్రధాన మంత్రి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సుస్థిరతకు మోదీ మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రేమేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాంచందర్‌రావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 100 బిఆర్ఎస్ కుటుంబాలు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామంలోని భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన 100 కుటుంబాలు నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారిని ఉద్దేశించి ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నెక్కొండ మండలంలో కనివినీ ఎరుగని రీతిలో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు పడాలని మన సత్తా ఏంటో చూపెడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎడ్ల కృష్ణయ్య, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రాచకొండ రఘు, మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంరెడ్డి నామినేషన్‌కు వెల్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/కొండపాకః** ఉమ్మడి కొండపాక మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి గురువారం రోజున నామినేషన్ వేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా మెదక్‌కు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య, బారాసా జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్ మాజీ ఎంపీపీ రాధా కిషన్‌రెడ్డి, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, నాయకులు పిల్లి నాగులు, ఏమల్ల రాజిరెడ్డి, మంద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణంలో భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇచ్చాం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ప్రాజెక్టుల నిర్మాణంలో దేశంలో మెరుగైన నష్టపరిహారం ఇచ్చిందని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ నేతలు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజనర్సు, పాల సాయిరాంలు అన్నారు. గురవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ జిల్లాలో ముంపు బాధితులకు పరిహారం ఇవ్వలేదని బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. జిల్లాలో భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చినట్లు తెలిపారు. 123 ప్యాకెజీ ప్రకారం భూ నిర్వాసితులకు ప్యాకెజీ అందించినట్లు తెలిపారు. గతంలో సింగూరు ముంపు బాధితులకు నష్ట పరిహారం అందక కోర్టులు చుట్టు తిరిగిన విషయాన్ని గుర్తు చేశారు. సిద్దిపేట అభివృద్దిని చూసి ఓర్వలేని రఘునందన్‌రావు ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో ఓట్లు ఏలా అడుగుతారని ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిలను విమర్శించటం సమంజసం కాదన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు గుండు భూపేశ్, లోక లక్ష్మి రాజం. రామచంద్రం, ఎర్ర యాదయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్‌టిసిలో కొరవడిన సమన్వయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ ఆర్‌టిసిలో అధికారులు, సూపర్‌వైజర్లు, సిఐ మద్య సమన్వయం కొరవడింది. డ్రైవర్లు, కండక్టర్లకు డ్యూటీ వేసే విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఆఫీస్ డ్యూటీ చేయాల్సిన సిస్టమ్ సూపర్‌వైజర్ డ్యూటీలు వేయడంతో పాటు అధిక సెలవులు ఇవ్వడంపై ఏకంగా సిఐ, డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొందరు డబుల్ డ్యూటీలు చేసి సెలవుల కోసం ఇబ్బందులు పడుతుంటే కొందరు డ్యూటీలు చేయకపోయినా సెలవులు ఇస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నారు. ఇదే కాకుండా టిమ్స్ విషయంలో కండక్టర్లను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. జనగామ ఆర్‌టిసి డిపో తరచు వివాదాలకు వేధిక అవుతుంది. గతంలో చేర్యాల బస్‌డిపోలో పనిచేయాల్సిన ఉద్యోగి ప్రైయివేట్ వ్యక్తులతో పనులు చేయిస్తుండగా అధికారులు గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఇవి తరుచు జరుగుతుండగానే డ్రైవర్లు, కండక్టర్లకు డ్యూటీలు, సెలవుల విషయంలో చర్చ జరుగుతుంది. ఏదీ ఏమైనా ఆర్‌టిసిలో కార్మికుల్ని సూపర్‌వైజర్లు మొదలుకొని పై అధికారుల వరు ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి.

**అలాంటివి ఏమీ లేవు : డిపో మేనేజర్ జోత్స్న**

డబుల్ లీవులు ఇవ్వడం, టిమ్స్ రిపేర్ వంటి సమస్యలు ఏమీ లేవని డిపో మేనేజర్ జోత్స్న తెలిపారు. ఒక కండక్టరుకు రెండు సెలువు ఇచ్చారన్న విషయాన్ని సిఐ తన దృష్టికి తీసుకురాగా పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనల మేరకే అన్న జరుగుతున్నాయని, డ్యూటీలు కూడా నిబంధనల మేరకు వేయాల్సిన వారే వేస్తున్నారని తెలిపారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన

## రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలోని బాలికల రెసిడెన్షినల్ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2023/24 విద్యా సంవత్సరంలో మొదటి, రెండవ సంవత్సర పరీక్ష ఫలితాలలో తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ గర్ల్స్ నెక్కొండ విద్యార్థినిలు అద్భుతమైన ప్రతిభను రాష్ట్రస్థాయిలో కనబరిచి రెండవ ర్యాంకింగ్‌లో కళాశాలను మంచి స్థాయిలో నిలిపారని కళాశాల ప్రిన్సిపాల్ చింతం రవీందర్ అన్నారు. బైపిసిలో మొదటి సంవత్సరం నందు 440 కి గాను 437 ఎం సుస్మిత స్టేట్ సెకండ్ ర్యాంక్, 435 యస్ మనీషా, 435 కె లోహిత, 432 సిహెచ్ ఉష, అదేవిధంగా ఎంపిసి గ్రూప్ ఫస్ట్ ఇయర్‌లో 470 మార్కులకు గాను ఏ తేజ 466, కె సాయి గీత 466 ఇలా మొత్తం అత్యధికంగా 41 మందిలో 35 మందికి గాను 400 పైకి మార్కులు సాధించడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే బైపిసి సెకండియర్ గ్రూప్ నందు 1000 మార్కులకు గాను పి రమ్యశ్రీ 986, ఎం అఖిల 983, టి స్వాతి 983, ఎంపిసి సెకండ్ ఇయర్ గ్రూపులందు 1000 మార్కులకు గాను డి పూజిత 985, సిహెచ్ వర్షిత 984, కె తేజస్వి 980, 900 పైగా మార్కులు సాధించిన వారిలో మొత్తం 48 గాను 25 మందికి పైగా సాధించడం జరిగిందని ఇంతటి అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వారికి ఎల్లవేళలా ధైర్యాన్ని ప్రోత్సహించిన బైపిసి, కల్పనా, ఎంపిసి వినిత, ఉపాధ్యాయినీలను, విద్యార్థులను ఆయన కొనియాడారు.